క్లుప్తంగా

గోదావరిలో స్వచ్ఛ కార్యక్రమాలు



వ్యర్థాలు తొలగిస్తున్న సేవాదళ్ సభ్యులు

ధర్మపురి: గోదావరిలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టారు. బాబా హరదేవ్ మహారాజ్ జన్మదినం సందర్భంగా సద్గురు మాతా సుదీక్షా మహారాజ్ ఆదేశాలతో ధర్మపురిలోని సంత్ నిరంకారి మిషన్ బ్రాంచ్ సేవాదళ్ సభ్యులు గోదావరిలో పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలగించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు గోదావరి తీరంలోని పరిశుభ్రత, నీటిలో ఉన్న ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. కార్యక్రమంలో బ్రాంచ్ ముఖి రాములు, సేవాదళ్ ఇన్‌చార్జి రమేష్, గుండయ్య, రోజా, సుజాత, మంగ తదితరులు ఉన్నారు.

మహిళా కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

జగిత్యాలటౌన్: క్షేత్రస్థాయిలో మహిళా కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలక్‌లంబా మహిళా కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఆదివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ రాష్ట్రస్థాయి సమావేశానికి విచ్చేసిన అల్కలాంబను మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పలు సూచనలు చేశారు.

ఉపాధ్యాయులకు క్రీడలు

కథలాపూర్: మండలకేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో కథలాపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు ఆదివారం క్రీడలు నిర్వహించారు. ప్రతీరోజు విద్యార్థులకు బోధన, శిక్షణ వంటి అంశాల్లో ఉపాధ్యాయులు బిజీగా ఉంటారని భావించి ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కబడ్డీ, వాలీబాల్, షటిల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మారంపెల్లి అర్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శారదాసిద్ధి రామ నాట్యాలయ వార్షికోత్సవం

జగిత్యాలటౌన్: శ్రీశారదా సిద్ధి రామ నాట్యాలయం వారి 5 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారుల నాట్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అదే వేదికపై నాట్యాచారిని గుంటి యమున గాయకులు గుంటి జగదీశ్వర్ దంపతుల వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకలను పండగ వాతావరణంలో జరుపుకున్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం ఊటూరి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరావుపేటలో ఉచిత వైద్య శిబిరం

రాయికల్: మండలంలోని సింగర్ రావుపేటలో ఆదివారం జగిత్యాల సాయినాథ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు మహేంద్ర నాథ్ సుమారు 150 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్ర రావు, కృష్ణమూర్తి, జాల జలపతి, ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు

ఉపాధ్యాయురాలికి సహస్ర కవితా స్ఫూర్తి అవార్డు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కవిత ఆదివారం సహస్ర కవితాస్ఫూర్తి అవార్డు అందుకున్నారు. ఉదయ సాహితీ సంస్థ హుస్నాబాద్ వారు నిర్వహిస్తున్న నేటి కవిత వాట్సాప్ గ్రూపులో సుమారు 1,000 కవితలు పూర్తి చేశారు. ప్రతిభ చాటిన ఉపాధ్యాయురాలు కవితకు ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందించారు.

సద్గురు బాబా హరదేవ్ సింగ్జి జన్మదిన వేడుకలు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్, వంజరిపల్లి గ్రామాల్లో ఆదివారం సద్గురు బాబా హరదేవ్ సింగ్జి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి మోహిని అవాబీ, సంచాలక్ రాకేశ్ మాట్లాడుతూ సంత్ నిరంకార్ ఆధ్వర్యంలో 70 దేశాలలో సేవలు కొనసాగుతున్నాయన్నారు.

‘ఆత్మీయ భరోసా’ పై ఆశ

- కొత్త ఉపాధిహామీ జాబ్‌కార్డులకు ఎదురుచూపులు
- ఆప్షన్ పని చేయక కూలీల నిరాశ
- జిల్లాలో 88,851 కుటుంబాలకు జాబ్ కార్డులు



కథలాపూర్ మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

కథలాపూర్: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తూ భూమిలేని కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. దీంతో ఈ పథకంలో పనిచేసేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు. కొత్త పథకంలో చేరేందుకు సైతం ఉత్సాహం చూపుతున్నారు. అయితే ఆత్మీయ భరోసా పథకానికి 2022–23 సంవత్సరంలో కనీసం 20 రోజులు పనిచేసి, భూమిలేని నిరుపేదలను ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. పని ఆధారంగా ఎంపిక చేస్తుండటంతో ఇప్పుడు జాబ్‌కార్డులు పొందేందుకు ముందుకు వస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ అవకాశం లేకుండా పోయింది. కొత్త జాబ్‌కార్డులకు సంబంధించిన ఆప్షన్ నిలిపివేయడంతో ఈ పథకంలో చేరే కూలీలకు నిరాశ ఎదురవుతోంది.

ఆసక్తి చూపుతున్న భూమిలేని పేదలు..

ఉపాధి పనికి వెళ్లాలంటే జాబ్‌కార్డు తప్పనిసరి. దీంతోపాటు భవిష్యత్తులో ఎంపిక కావాలంటే ప్రస్తుతం పథకంలో చేరి పని చేయాలని భూమిలేని వారు ఉత్సాహం చూపుతున్నారు. అయితే ఆత్మీయ భరోసా పథకం అమలుకు శ్రీకారం చుట్టినప్పటి నుంచి కొత్తగా జాబ్‌కార్డులను ఇవ్వడం నిలిపివేశారు. దీంతోపాటు చాలా కాలంగా పథకంలో పనిచేయకుండా ఉంటున్న జాబ్‌కార్డులను సైతం తొలగిస్తూ వస్తున్నారు. గతంలో ఒకరి స్థానంలో మరొకరు పనిచేస్తూ వేతనం పొందుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం కూలీలకు ఐరిస్ విధానం అమలు చేస్తుండటంతో నకిలీలకు అడ్డుకట్ట పడింది. ప్రస్తుతం కొత్త జాబ్‌కార్డుల మంజూరుకు అవకాశం లేకుండా పోయింది. వ్యవసాయ పనులు లేనప్పుడు ప్రజలు ఉపాధి పనులకు వెళ్తారు. అయితే కొత్త జాబ్‌కార్డుల మంజూరు అవకాశం ఎప్పుడు ఇస్తారో తెలియకపోవడంతో కూలీలు అయోమయానికి గురవుతున్నారు. దీంతో వేసవిలో కూలీల సంఖ్య తగ్గే అవకాశం ఉందంటున్నారు.

పనులపై ప్రభావం..

జిల్లాలో 88,851 జాబ్ కార్డులున్నాయి. 1,19,618 మంది కూలీలు నమోదయ్యారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులైన వారిని గుర్తిస్తోంది. అయితే ప్రజాపాలన వెబ్‌సైట్, సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వే ఆధారంగా మండలంలో ఒక గ్రామాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు జిల్లాలో 9,701 మందిని గుర్తించారు. గ్రామసభల్లో వీరిపై విచారణ జరిపి అనర్హులను గుర్తించి తొలగించడం, కొత్తగా వచ్చిన దరఖాస్తుల్లో అర్హులైనవారిని చేర్చి వచ్చే నెలలో వీరికి రూ. 12 వేలు నగదు చొప్పున జమ చేయనున్నారు. అయితే పథకంలో చేరేందుకు ఉపాధిహామీలో పనిచేయాలని నిబంధన విధించడంతో పలువురు నిరుపేదలు నిరాశకు లోనవుతున్నారు.

భూమిలేని పేదలందరికీ ఇవ్వాలి



మా కుటుంబానికి భూమి లేదు. కూలీ పనిచేసుకొని జీవిస్తాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించాలంటే ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డులు ఉండాలనే నిబంధన సరికాదు. జాబ్‌కార్డు ఉన్నవారు 20 రోజులు పని చేయాలనే తిరకాసు విధించడం దారుణం. భూమిలేని నిరుపేదలందరికి ఆత్మీయ భరోసా పథకం మంజూరు చేయాలి.

– పాలెపు రాజేశ్, తాండ్రియాల

ఆదేశాలు రాగానే జాబ్ కార్డులిస్తాం



ప్రస్తుతం కొత్త జాబ్‌కార్డుల మంజూరుకు అవకాశం లేదు. కొత్త జాబ్ కార్డు జారీకి సంబంధించి ఆప్షన్ నిలిపివేశారు. ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగానే కూలీలకు జాబ్‌కార్డులిస్తాం. కొత్త జాబ్‌కార్డులకు సంబంధించి దరఖాస్తులు తీసుకుంటాం.

– రఘువరన్, డీఆర్డీవో

భూములు కబ్జా చేస్తే చర్యలు



యూత్ సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

సారంగాపూర్: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి కొండ కింద భూముల్లో అనధికార నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం కొండ కింద ఉన్న అటవీశాఖ భూమిలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి, వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. రోజురోజుకు నిర్మాణాలు పెరిగిపోతుండడంతో అటవీశాఖ అధికారులు నోటీసులు జారీ చేసి, వెంటనే తొలగించాలని ఆదేశించారు. కానీ వారి నుంచి స్పందన లేదు. ఆదివారం బీర్‌పూర్ గ్రామానికి చెందిన యువ చైతన్యయూత్ సభ్యులు 20 గుంటల స్థలంలో యూత్ కార్యాలయ భవనం నిర్మించుకుంటామని సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ, రెవెన్యూశాఖ, పోలీస్‌శాఖ అక్కడికి చేరుకుని నిర్మాణాలను ఆపాలని యూత్ సభ్యులకు సూచించారు. యువకులు అక్రమ నిర్మాణాలపై అధికారులను నిలదీశారు. దీనిపై స్పందించిన అటవీశాఖ సెక్షన్ అధికారి గంగారాం నోటీసులు ఇచ్చామని, నిర్మాణాలు మార్చి 10 లోపు తొలగించకపోతే మేమే తొలగిస్తామని పేర్కొన్నారు.

స్వచ్ఛ భారత్‌కు స్ఫూర్తి సంత్ గాడ్గే బాబా



నాయకులను సన్మానిస్తున్న విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: ప్రధాని నరేంద్రమోదీ శ్రీకారం చుట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబానే స్ఫూర్తి ప్రధాత అని మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. ఫిబ్రవరి 23 బాబా జయంతి అని, దీనిని తెలుగు రాష్ట్రాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు.

బీజేపీతోనే అన్నివర్గాల సంక్షేమం



తక్కళ్లపెల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కథలాపూర్: అన్ని వర్గాల సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకు పాల్గొన్నారు.

మద్దుట్లలో..

మల్యాల: మండలంలోని మద్దుట్ల గ్రామంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా బీజేపీ మండల నాయకులు ఆదివారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: ఉమ్మడి మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని బూత్ స్థాయి నాయకులు ప్రచారం చేశారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి

కథలాపూర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేముల కర్ణాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరికొండ, భూషణరావుపేట, కథలాపూర్ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. రైతుల, నిరుద్యోగల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, పూంద్ర జనార్దన్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్, లింగారెడ్డి, నర్సారెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే ఆదిలాబాద్ వరకు విస్తరించాలి

జగిత్యాలజోన్: జాతీయ రహదారిని జగిత్యాల మీదుగా ఆదిలాబాద్ వరకు విస్తరించాలని జగిత్యాల పట్టణాభివృద్ధి సంఘం అధ్యక్షుడు సూరజ్ శివశంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నుంచి జనగాం, సిద్దిపేట మీదుగా సిరిసిల్ల వరకు చేపడుతున్న జాతీయ రహదారిని వేములవాడ, జగిత్యాల, బీర్‌పూర్, జన్నారం, ఉట్నూరు, ఇంద్రవెల్లి మీదుగా ఆదిలాబాద్ వరకు విస్తరించాలని కోరారు. 350 కి.మీ పోడవు ఉండే ఈ రహదారి వల్ల 10 జిల్లాలకు లబ్ధి కలుగుతుందని, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎనుగుర్తి ప్రసాద్, శ్రీరాముల సుదర్శన్, పిల్లి బాలక్రిష్ణ, రాకేష్, జ్యోతి పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి కొమొరెడ్డి వారసులకివ్వాలి

మల్లాపూర్: జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్క వారసులు కరంచంద్, విజయ్‌ఆజాద్‌లలో ఒకరిని నియమించాలని యూత్ కాంగ్రెస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి రుత్త గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కొమిరెడ్డి రాములు–జ్యోతక్క దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికే అంకితం చేశారన్నారు. పీసీసీ నాయకత్వం గుర్తించి వారి తనయులైన కరంచంద్, విజయ్‌ఆజాద్‌లకు పార్టీ, ప్రభుత్వ పదవుల్లో సముచిత స్థానాన్ని కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు విజ్ఞప్తి చేశారు.

మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీగుట్ట రాజేశ్వర స్వామి ఆలయ మహాశివరాత్రి ఉత్సవ కరపత్రాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈనెల 26న స్వామి వారి సర్వదర్శనం, ధ్వజారోహన, కల్యాణం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

గాయత్రి బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

పెగడపల్లి: గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి కోరారు. పెగడపల్లి మండల కేంద్రంలో గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకు 58వ శాఖను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమలో సీఈవో శ్రీనివాస్, జీఎమ్ శ్రీలత, రీజనల్ మేనేజర్ తిరుపతి, బ్రాంచి మేనేజర్ కావ్యానంద్, పాలకవర్గ సభ్యులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


రాయికల్: ప్రభుత్వం వెంటనే యాదవుల కోసం యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అడ్‌హక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్‌యాదవ్ కోరారు .ఆదివారం మండలంలోని అల్లీపూర్‌లో యాదవులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ యాభై ఏళ్లు నిండిన గొర్ల కాపారులకు పెన్షన్, ,యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోయాదవ సంఘ సభ్యులు యాదవ నేని రాజలింగం యాదవ్, తాలూక రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో భక్తుల స్నానాలు



ధర్మపురి: శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి గోదావరిలో ఆదివారం భక్తులు ముందస్తు స్నానాలు ఆచరించారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. శ్రీలక్ష్మీనృసింహ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

దళితులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న లక్ష్మణ్

జగిత్యాలటౌన్: రాష్ట్ర జనాభాలో 20 శాతం ఉన్న దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మునుగూరి హన్మంతు అధ్యక్షతన ఆదివారం మాదిగ భవన్ జరిగిన సమావేశానికి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని, ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పేట భాస్కర్, డీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ముక్రం పాల్గొన్నారు.



సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి నాయికపుగూడెం వద్ద స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేయాలని గూడెంవాసులు కోరుతున్నారు. లక్ష్మీదేవిపల్లి శివారు గ్రామం నాయికపుగూడెం జగిత్యాల–సారంగాపూర్ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిని ఆనుకుని ఉంది. రోడ్డుపై వందలాది వాహణాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డుపైకి గూడెంలోని చిన్నారులు పరుగెత్తుకుంటు వస్తున్నారని, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేస్తే వాహనాలు వేగం తగ్గుతుందని వారు పేర్కొంటున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేందర్, ఆర్‌అండ్‌బీ,ఏఈ, సారంగాపూర్, సెల్ నంబర్: 7702353270

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఘనంగా శ్రీ వేంకటేశ్వరస్వామి తెప్పోత్సవం



తెప్పోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేటలో ఆదివారం శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి.గ్రామ శివారులోని పెద్ద చెరువులో స్వామి ఉత్సవ విగ్రహాలతో తెప్పోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు, స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

విశ్వకళ్యాణి భవనంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న బ్రహ్మ కుమారీస్

కోరుట్ల: కోరుట్ల మండలం కల్లూరులో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం వారి విశ్వకళ్యాణి భవనంలో రానున్న మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాత్రి విశిష్టత గురించి వివరించారు.

ఘనంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన



దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అర్చకులు పూజలు చేసి దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారులోని గంగాదేవి ఆలయ నిర్మాణానికి ఆదివారం అర్చకులు రమేశ్ శర్మ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నరేందర్ రెడ్డి గెలుపుకోసం కార్యకర్తలు కష్టపడాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నిలక ఇన్‌చార్జి భూపతిరెడ్డి నాయకులు ఏనుగు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలం మోహన్‌రావుపేట,సంగెం గ్రామాల్లో ఆదివారం పట్టభద్రులను ఆయన కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల తిరుపతిరెడ్డి కోరారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల రాజన్న, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడుపుల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: మండలంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్ధతుగా ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు.

ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలి

పెగడపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత ఊట్కూరి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్ కోరారు. పెగడపల్లి మండల కేంద్రంలో ఆదివారం పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. కాంగ్రెస్‌తోనే పట్టభద్రులకు న్యాయం జరుగు తుందని, విద్య, ఉద్యోగ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సోమవారం కరీంనగర్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు పట్టభద్రులు, పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి, నాయకులు పాల్గొన్నారు.